

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:8(4), August, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

# యోగినారాయణ తత్త్వాలు – ఒక పరిశీలన

డా॥ బి. హేమమాలిని
తెలుగు ఉపన్యాసకురాలు
ప్రభుత్వ కళాశాల (స్వ.ప్ర)
అనంతపురము.
చరవాణి: 9966792260
మెయిల్ ఐడీ: hemamalinibk25@gmail.com.

**ఉపోద్ఘాతం:**

భారతీయ సాహిత్యానికి, తాత్వికతకు చాలా దగ్గరి సంబంధం ఉంది. శబ్దార్థాలు కావ్య శరీరమైతే, రసధ్వని కావ్యాత్మ అయితే, గుణాలంకారాలు, ఛందస్సు మొదలైనవి కావ్య సౌందర్య కారకాలైతే, తాత్త్వికత, మార్మికత అనే రెండు గుణాలు కూడా సాహిత్యానికి చాలా అవసరమైనవే! మానవ జీవితానికి ఈ రెండు శక్తులు అర్థాన్ని కల్పిస్తాయి. మానవ జీవితాన్ని వ్యాఖ్యానించే సాహిత్యానికి కూడా ఈరెండు శక్తులు అర్థాన్ని కల్పిస్తాయని చెప్పవచ్చు.

కేవలం శిష్ట సాహిత్యంలోనే కాదు తాత్త్వికత జానపద సాహిత్యంలో కూడా అంతస్సూత్రమే. జానపదులు ప్రకృతికి దగ్గరగా జీవించేవారు. ప్రకృతి శక్తులను ఆరాధించేవారు. చావు పుట్టుకల గురించి, వాటి చుట్టూ అల్లుకున్న రకరకాల సిద్ధాంతాలపైన నమ్మకాన్ని కలిగినవారు. అందుకే వారిసాహిత్యంలో తాత్త్వికత చాలా స్పష్టంగా కనిపిస్తుంది. సాహిత్యం తాత్త్విక భావనలను అన్వేషించడానికి, వ్యక్తీకరించడానికి ఒక శక్తివంతమైన సాధనం. తాత్త్వికత జీవితం యొక్క ప్రాథమిక ప్రశ్నలను అన్వేషించడానికి ఒక మార్గం. ఇదిజీవితం యొక్క ఉనికి, జ్ఞానం, విలువలు మరియు ఇతర ప్రాథమిక సమస్యల గురించి అధ్యయనం. సాధారణంగా ప్రశ్నలు అడగడం, విమర్శనాత్మకంగా ఆలోచించడం, మరియు సాధ్యమయ్యే సమాధానాలను అన్వేషించడం ద్వారా తాత్త్వికతను నిర్వచించవచ్చు.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:8(4), August, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in


**తత్త్వం – నిర్వచనం:**

తత్త్వం అనే పదానికి సత్యం లేదా వాస్తవికత అని సాధారణంగా అర్థం చెప్పవచ్చు. ఇది ఒకవస్తువు యొక్క అంతర్లీన స్వభావం లేదా ప్రాథమిక సూత్రాలను సూచిస్తుంది. దీనిని తత్ + త్వం అనే రెండు పదాల కలయికగా కూడా చూడవచ్చు. ఇక్కడ తత్ అంటే అది లేదా పరమాత్మ అని, త్వం అంటే నీవు అని అర్థం. కాబట్టి రెండింటి కలయికగా తత్త్వము అంటే 'అదినీవు' లేదా పరమాత్మ నీవే అనికూడా అర్థం చేసుకోవచ్చు. తత్త్వము అనేది ఒక వస్తువుయొక్క నిజమైన స్వభావం లేదా వాస్తవ స్వరూపాన్ని తెలుసుకోవడానికి ప్రయత్నించే ఒక భావన. సాధారణ మరియు ప్రాథమిక సమస్యల మీధ్రో మరియు తార్కిక అధ్యయనమే తత్త్వం. తత్వ జ్ఞానం అంటే ప్రాథమిక సత్యాల నిశ్చయాత్మక జ్ఞానం అని అర్థం. ఇది సాధారణంగా వేదాంతంలో ఉపయోగిస్తారు.

"సంస్కృత భాషలో 'తత్' అనే శబ్దానికి ఉన్న అర్థం 'అది'. అది అంటే కనబడని ఒక శక్తి. ఈ విశ్వాన్ని నియమించే ఒక మహత్తరమైన చైతన్య స్వరూపం. ఆ శక్తిని భారతీయులు భగవంతుడు అని పిలుస్తారు. 'త్వం' అంటే నీవు" ---తత్త్వజ్ఞాన ప్రదీపిక, శ్రీమన్మధ్వాచార్యులు

**సాహిత్యం – తత్త్వం:**

ప్రాచీన కాలంనుండి సాహిత్యంలో తాత్త్వికత ఒక అవిభాజ్య అంశంగా కనిపిస్తూ ఉన్నప్పటికీ తాత్త్వికత ప్రధానంగా ప్రజల భాషలో పాటల రూపంలో వచ్చిన సాహిత్యానికి 'తత్త్వాలు' అనిపేరు. మధ్యయుగం నుండి, క్షీణయుగం వరకూఉన్న మధ్యకాలంలో ఈ తత్త్వకారులు జీవించారు. తత్త్వమంటే పదార్థ జ్ఞానాన్ని, జీవిత సత్యాన్ని తెలిపే సాధనం.

మనిషికి ఆలోచించడం అలవాటైనప్పటి నుండీ, మాట్లాడటం తెలిసినప్పటినుండీ మనిషి మనసులో భావనావ్యాపారం మొదలైనప్పటినుండీ తనలో అవ్యక్తంగా ఉన్న అనేక విషయాలను పాటల రూపంలోనూ, కథల రూపంలోనూ వ్యక్తీకరించడం అలవాటు చేసుకున్నాడు. పుట్టుక, మరణాల మధ్యఉన్న దూరాన్ని కొలుస్తూ, చావు పుట్టుకల రహస్యాన్ని ఛేదించే ప్రయత్నం చేస్తూనే ఉన్నాడు. ఈ క్రమంలోనే ఈ సృష్టిని నడిపిస్తూ ఉన్న మానవాతీత శక్తిని, గురించి, ఇతర ప్రకృతి శక్తులను గురించి పరిశోధిస్తూనే ఉన్నాడు. ఈ

ఆలోచనలను క్రమమైన రూపంలో పెట్టి మతాన్ని సృష్టించుకున్నాడు. ఆధ్యాత్మిక భావాలను పెంపొందించుకున్నాడు. తపస్సుద్వారా, సాధన ద్వారా పరమ సత్యాన్ని తెలుసుకునే ప్రయత్నం చేస్తూ నిరంతరాన్వేషణ శీలిగా మారిపోయాడు. ఈ అంశాలన్నీ మనిషి భావనలలోనుంచి, తను సృష్టించుకున్న కాల్పనిక ప్రపంచంలో సాహిత్యరూపంలో ప్రతిఫలించాయి.

తత్త్వాలు ప్రధానంగా వైదిక ధర్మాన్ని గురించి తెలుపుతాయి. భక్తి, జ్ఞాన, వైరాగ్య మార్గాల గురించి, రాజయోగాన్ని గురించి వివరిస్తాయి. అక్కడక్కడా కొందరు తత్త్వకారులు సామాజిక పరమైన అంశాలను గురించి చర్చించినా చాలావరకు అవి యోగసాధనకు, ఆధ్యాత్మిక జీవితానికీ ప్రాధాన్యతనిచ్చాయి.

**తెలుగు సాహిత్యం – తత్త్వాలు:**

వేమన మొ॥ వారు శతక ప్రక్రియద్వారా తాత్త్వికతను ప్రచారం చేస్తే, వాగ్గేయకారులు మధురమైన పాటలద్వారా ప్రచారం చేశారు. తత్త్వకారులు మరికొంత ముందుకువెళ్లి అందరికీ సులభంగా అర్థమయ్యే ప్రజల భాషలో ఆధ్యాత్మిక ప్రవచనాలను పాటల రూపంలో వ్యక్తం చేశారు. పద కవితలకంటే తత్త్వాలు వస్తువులో, భాషలో, శైలిలో భిన్నమైనవి. సంకీర్తనలలో లాగా పల్లవి, అనుపల్లవి, చరణం మొ॥ లక్షణాలు న్నప్పటికీ కొన్నితేడాలు కనిపిస్తాయి. వాగ్గేయకారులది పండితుల భాష. తత్త్వకారులది సామాన్యుల భాష. పదకవితలు పండితలోకాన్ని ఆనందపరిస్తే, తత్త్వాలు సామాన్య ప్రజల అభిమానాన్ని పొందాయి. తత్త్వాలు సామాజిక సమానత్వాన్ని బోధించాయి. కుల వ్యవస్థను నిరాకరించాయి. విగ్రహారాధనను వ్యతిరేకించాయి. అంతేకాకుండా రాజాస్థానాలకు దూరంగా, ప్రజల నడుమ పుట్టిపెరిగిన సాహిత్య రూపం ఇది. నైతికతను, శ్రమజీవన సౌందర్యాన్ని తత్త్వకారులు గుర్తించారు. దేశీయమైన ఏలలు, ద్విపదలు, అర్ధ చంద్రికలు మొ॥ మాత్రా ఛందోరూపాలలోనే వీరు రచన చేశారు.

17,18,19వ శతాబ్దాలలో జీవించి ఉండిన పోతులూరి వీరబ్రహ్మం, యాగంటి లక్ష్మయ్య, సిద్ధయ్య, పీరు మొహద్దీన్, బోరా అప్పలస్వామి, గుజ్జల నారాయణదాసు, తరిగొండ వెంగమాంబ, కైవారం నారాయణ మొ॥ తత్త్వకారులు సామాన్య ప్రజలలో తమ తత్త్వాల ద్వారా చైతన్యాన్ని కలిగించారు. ఈ వ్యాసంలో కైవారం నారాయణ తత్త్వాల గురించిన పరిశీలన చేయడం జరుగుతుంది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:8(4), August, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

**యోగినారాయణ తత్త్వాలు – పరిచయం:**

కర్నాటకలోని కోలారు జిల్లా చింతామణి తాలూకా కైవారమనే గ్రామంలో తాతయ్యగా ప్రసిద్ధి చెందిన కైవారం నారాయణ లేదా యోగి నారాయణ తత్త్వకారునిగా పేరుపొందాడు. ఆంధ్రబలిజ కులంలో క్రీ.శ॥ 1726వ సంవత్సరంలో కొండప్ప, ముద్దమ్మ దంపతులకు ఈయన జన్మించాడు. గాజుల వ్యాపారం చేస్తూ వచ్చిన సంపాదనంతా భగవంతునికి కైంకర్యం చేస్తూ జీవితం గడిపాడు. పరదేశ స్వామి ఉపదేశంతో సన్యాసం స్వీకరించాడు. 1836వ సంవత్సరంలో సజీవ సమాధి పొందాడు. ఈయన రచించిన 172 తత్త్వాలలో 20 కన్నడ భాషకు చెందినవి. ఈయన రాసిన తత్త్వాలు చాలాభాగం ఆధ్యాత్మిక మార్గాన్ని గురించి తెలిపేవిగా ఉన్నాయి. కైవారం నారాయణ వైష్ణవ మతాన్ని ప్రతిపాదించే తత్త్వరచన చేశాడు. వైష్ణవ మత సంబంధమైన దేవతలైన రాముడు, కృష్ణుడు, ఆంజనేయుడు, వేంకటేశ్వరుడు అలాగే వారి ఇంటి దైవమైన అమర నారాయణ స్వామి పైన తత్త్వాలు రచించాడు. అక్కడక్కడా కొన్ని తత్త్వాలు శివుని గురించి ఆదిశక్తిని గురించినవి కూడా ఉన్నాయి.

**తత్త్వ లక్షణాలు: కొన్ని తత్త్వాల వివరణ:**

కైవారం నారాయణ తత్త్వాలలో భాషలో కొంత గ్రాంథిక శైలి కనిపిస్తుంది. అంతేకాకుండా కన్నడ భాషా ప్రభావంకూడా ఇందులో కనిపిస్తుంది. దేశీయమైన ఛందోరూపాలైన ఏలలు, అర్ధచంద్రికలు, తుమ్మెదపదాలు, కందార్థాలు, కోలాటాలు మొ॥ ఛందోపరమైన భేదాలు కనిపిస్తాయి. అంతేకాకుండా ఈయన రచనలలో వాగ్గేయకారులైన అన్నమయ్య, రామదాసు, తత్త్వకారుడైన పోతులూరి వీరబ్రహ్మం మొ॥ వారి ప్రభావం కనిపిస్తుంది. మధుర భక్తిని సూచించే ఒకటి రెండు తత్త్వాలు కూడా ఇందులో కనిపిస్తాయి. అందరు తత్త్వకారుల మాదిరిగానే రాజయోగానికి ఈయన చాలా ప్రాధాన్యతనిచ్చాడు. వైష్ణవ మత తత్త్వమైన శరణాగతి ఈయన తత్త్వాలలో కనిపిస్తుంది. మిగిలిన తత్త్వకారుల లాగా ఈయన కూడా కులవ్యవస్థను నిరసించాడు. బ్రాహ్మణులు ఆచరించే యజ్ఞయాగాది కర్మకాండలు, వేదపఠనం, ఆచార వ్యవహారాలు మొ॥ వాటిని తీవ్రంగా నిరసించాడు.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:8(4), August, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

బిత్తరి గురువులు – బెత్తాలు బట్టుక
కట్ట్యెల మీదను – నడిచేరురా
కల్లుకడవల రీతి – కడుపులు పెంచుక
పైనిండ గంధము – పూసేరురా॥
కాకుల విధమున – కూతలు వేసేరు।
వేదములవి యేమో – తెలియదురా॥
గుండములో మంట – రేగి మండేవేళ।
నెయ్యి చిదుగులు – వేసేదెందుకురా॥
పసులకు వాతలు – బెట్టిన విధమున।
భుజములు కాల్చితే – దోషమురా॥......
కొన్నాళ్లు శూద్రులు – కొన్నాళ్లు విప్రులు
వేషాలు వేసేదెందుకురా॥....

ఇలా బ్రాహ్మణుల ఉపనయన సంస్కారాన్ని, సమాశ్రయణ కర్మను, ఆచారాలను నిందించి

ముఖ్యుడు శూద్రుడు – ముజ్జగములకెల్ల।
తక్కినవారెల్ల – తక్కువరా॥ **– సింధుపదం, కీర్తన సంఖ్య 26**

అంటూ శూద్ర ప్రాధాన్యాన్ని ప్రతిపాదించాడు. అలాగే కులం, మతం, జాతి మొ॥ భేదాలు విడనాడాలని చెబుతాడు.

ఏ జాతి వారమో – యెరుగలేమయ్యా।
స్త్రీపురుష జాతులివి – సృష్టిలో రెండు॥.......
మా జాతి హెచ్చనుచు – మీజాతి పిచ్చనుచు।
తర్కవాదము శాయ తగదు మీకు॥
వివరించి చూచితే – ఇందేమి పస లేదు ।

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:8(4), August, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

Cover Page

మలతిత్తి దీనిపై – మమత విడవలెను ॥ అని ప్రబోధిస్తాడు. అలాగే

విడవలెను యీ కులము – చెడవలెను కలిమి ।

అపుడు నిశ్శంకుడై – ఆత్మ కవలెను॥

**– కీర్తన సంఖ్య 31**

అంటూ సంసార మోహమాయలు విడిపించుకోవాలని ఉపదేశిస్తాడు. తాను ప్రియురాలిగా అమర నారాయ ణ స్వామి ప్రియుడిగా భావించి మధుర భక్తి పూరితమైన తత్త్వాలను రచించాడు.

....విలుకాడు చలమున – విరిశరములు బూని ।

యామరకే వేళ – వేయుచున్నాడు ॥

తాళజాలక – బహు తత్తరమున యిపుడు ।

మాటిమాటికి విన్నవించిన –

మాటలాడక వుండతగునా ।

నాతి యెవ్వతో చూడజాలక – నేరములు బోధించెనేమో ॥

ఆత్మ యెరుగలేవా – అంతర్యామివిగావా ।

తెలియదా నా మనసు – తెగవైననూ ॥

పంతమేల నా – ప్రాణనాథా నీవు ॥

కలికి రూపంబెత్తి ప్రజలను – కరుణతో రక్షించువాడవు ।

అలుక సేయుట మేర గాదుర – అమర నారేయణేశా ॥

**– కీర్తన సంఖ్య 41**

అంటూ విరహంతో బాధపడుతున్న నాయికలాగా భావిస్తాడు. అలాగే తుమ్మెద పదాలు కూడా రచించాడు.

ఎందుండి వస్తివి తుమ్మీదా – ఏవూరు నీ వూరు తుమ్మీదా ॥

ఈ వూరి వారెల్ల తుమ్మీదా – బహు విషయ విరోధులు తుమ్మీదా ॥

**– కీర్తన సంఖ్య 46**

అనే పాటలో మనసు, అరిషడ్వర్గాలు, త్రిగుణాలు మొ॥ వాటి ప్రలోభాలకు గురికాకుండా ఆత్మ తత్త్వాన్ని తెలుసుకుని మోక్షప్రాప్తికి కృషి చేయాలని బోధిస్తాడు. ఈ శరీరం శాశ్వతమైనదని, సంసార సుఖాలు శాశ్వతమని నమ్మి మోహమాయలో పడకుండా ముక్తి సాధన చేయమని చెబుతూ

జీవా నీవిది కానవా – నీవుండే ఇంటి మర్మము యెరుగవా ॥
ఇల్లు పాడు జేసి – వెళ్లే వేళ వచ్చె ।
ఇప్పుడైనను కాని – ఇల్లు శోధించరాదా ॥
తొమ్మిది వాకిండ్లు కొంప – దుఃఖములకు మూల దుంప ।
యెంచితే కలగూరగంప – తెలుసుకో నీతాదు తెంప ॥ అంటాడు.

**– దేహతత్త్వము, కీర్తన సంఖ్య 75**

శరీరమనే ఇల్లు శిథిలావస్థకు చేరుకున్నదని, దానిని వదలే వేళయిందని, దానిని శోధించి పరమాత్మ ఎక్కడ ఉన్నాడో తెలుసుకొమ్మని చెబుతాడు. కొన్ని తత్త్వాలు పొడుపు కథల రూపంలో కనిపిస్తాయి.

ఆకాశమున అంటలేదూ – భూమి మీద వుండలేదు ।
నట్టనడుమ వుండేదేమిరా ।
ఓ శిష్యాగ్రతనయా ।
సులభమున్నది చూచి చెప్పరా ॥
కాళ్లు లేవు చేతులు లేవు
నోరు నుదుటా కొమ్మూలేదు ।
సాముగాండ్లను చంపివేసెరా ।
ఓ శిష్యాగ్రతనయా ।
వాని గెలిచినవాడే ధీరుడు ॥ **– కీర్తన సంఖ్య 104**

ఇలా పొడుపు కథల రూపంలో వేదాంతాన్ని బోధించాడు.

అప్పు చేయడం ఎంత ముప్పును తీసుకుని వస్తుందో ఒక తత్త్వంలో ఎంతో చక్కగా వివరించాడు.

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:8(4), August, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

అప్పు శాయగరాదు – అది మేలు కాదు ।
సుజానులకు ముప్పు – క్షుద్రులకు మెప్పు ॥

అని బోధిస్తూ ఇంకా

అతడెంత ఘనుడైన – అదలించి మాటాడి ।
ఆలుబిడ్డల యిపుడు – అమ్మి యిమ్మనును ॥

అనేవాక్యాలు విశ్వామిత్రుని అప్పు తీర్చడానికి హరిశ్చంద్రుడు పడినపాట్లు గుర్తుకు తెస్తాయి. ఇంకా అప్పుల బాధలకు తట్టుకోలేక మనిషి

చపల చిత్తుండౌను – చెడును మానసపూజ ।
ఎంతో భయమై తోచు – యే వేళనూ ।
నిర్జీవుడై వుండు – నిద్ర కంటికి రాదు ।
పురుష ప్రతాపముల్ పుడమిపాలౌను ॥ **– అప్పు, కీర్తన సంఖ్య 83**

అని ఎలా పతనమౌతాడో వివరించాడు. అలాగే ప్రశ్న, సమాధానాల రూపంలో బాలకృష్ణునితో గోపికలు జరిపిన సంభాషణలను జానపద గేయాల బాణీలో రచించిన తీరు చూడండి.

ఏమిరా ఈ వేళా నీవు – ఎంతజెప్పినాను వినవు ।
సద్దుశాయక సాగపోవోయి । ఓ బాలకృష్ణా ।
కుక్కుటము కూత వేసెరా ॥
అంగనామణిరో వినవే – బంగారు కమ్మలు మేటి
ఉంగరములు తెచ్చి యిచ్చేనే ।
ఓ సుందరాంగి ।
మనసు నిలువదేమి సేతునే ॥ **–కీర్తన సంఖ్య 105**

అంటూ బాలకృష్ణుని లీలావినోదాలను వర్ణించాడు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:8(4), August, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

**ఉపసంహారం:**

ఈ విధంగా క్రీ.శ॥ 18-19 శతాబ్దాల మధ్య కాలంలో జీవించిన యోగినారాయణ జీవితానుభవాలన్నింటినీ రంగరించి, తన తత్త్వాల ద్వారా ప్రజల గుండెల్లో శాశ్వత స్థానాన్ని సంపాదించుకున్నాడు. వైష్ణవ మతంలోని శరణాగతి మార్గాన్ని, రాజయోగ రహస్యాలను, భక్తితత్త్వాన్ని గురించి చాలా లోతైన భావనలతో వర్ణించాడు.

---సమాప్తం---

**ఆధార గ్రంథాలు:**


1. ఆరుద్ర సమగ్రాంధ్ర సాహిత్యము - 4వ సంపుటము, తెలుగు అకాడమీ. 2012
2. శ్రీ అమర నారేయణ వేదాంత సారావళి - శ్రీ యోగినారాయణ మఠము, కైవారము 2018
3. నాగయ్య.జి. తెలుగు సాహిత్య సమీక్ష 2వ సంపుటము, నవ్యపరిశోధక ప్రచురణలు, హైదరాబాదు, 2011.
4. సాహిత్య శిల్ప సమీక్ష, పింగళి లక్ష్మీకాంతం, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాదు, 2012
5. సాహిత్య భావలహరి, ఆచార్య యస్.వి. జోగారావు, తెలుగు అకాడమీ హైదరాబాదు. 1989